A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులకు ఆహ్వానం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
పాఠకుల ఆదరణ పొందుతున్న తెలుగు
దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను.
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 87 మంగళవారం అక్టోబర్ 02 - 2023 పేజీలు 4. వేల :4 /

# కోర్టు తీర్పును బట్టి భవిష్యత్ కార్యాచరణ.-నారా లోకేష్.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ అక్టోబర్ 02:

అక్రమ కేసు నుండి న్యాయం చట్టాలే తమను కాపాడుతాయని, కోర్టు నిర్ణయాన్ని బట్టి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ, సోమవారం ఢిల్లీలో లోకేష్ ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత టిడిపి ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. అనంతరం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 3న సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ విచారణకు వస్తుందన్నారు. ఆధారాలు లేని స్కిల్ డెవలప్‌మెంట్‌లో చంద్రబాబును జైలుకు పంపడమే కాకుండా మరో మూడు కేసులు సిద్ధం చేశారన్నారు. మంత్రి రోజా తనతోపాటు తన తల్లి భువనేశ్వరి, సతీమణి బ్రాహ్మణిని జైలుకు పంపుతామని అంటున్నారని, ఇది ముమ్మాటికీ కక్ష సాధింపు చర్యేనని అన్నారు. తమపై పెట్టిన తప్పుడు కేసులను ఆధారాలతో సహా అన్నీ ప్రజల ముందు ఉంచుతామని లోకేష్ వెల్లడించారు. లోకేష్ దీక్షకు



ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) జాతీయ అధ్యక్షులు కె శ్రీనివాసరెడ్డి, ఎపి మేధావుల సంఘం నాయకులు చలసాని శ్రీనివాసులు, పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు డివై దాస్‌తో పాటు ఎంపిలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని, కె రామ్మోహన్‌నాయుడు, వైసిపి ఎంపి రఘురామ కృష్ణరాజు, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహనరావు, మాజీ మంత్రి కొంద్రు మురళి, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# సత్యమేవ జయతే దీక్షను చేపట్టిన నారా భువనేశ్వరి.

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి అక్టోబర్ 02:

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాజీ సీఎం చంద్రబాబును అక్రమ అరెస్టుతో రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టరాన్ని నిరసిస్తూ నారా భువనేశ్వరి గాంధీ జయంతి సందర్భంగా సత్యమేవ జయతే పేరుతో రాజమండ్రిలో ఒకరోజు దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ తమ కుటుంబానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని తామెప్పుడు ఊహించలేదన్నారు. రాష్ట్రం కోసం మరియు ప్రజల కోసమే చంద్రబాబు నిరంతరం కృషి చేశాడు అన్నారు. చంద్రబాబుపై నమ్మకంతోనే హైదరాబాద్‌లో వ్యాపారస్తులు పెట్టుబడులు పెట్టారని అన్నారు. ప్రజల కోసం చంద్రబాబు రోజుకు మూడు లేదా నాలుగు గంటలు మాత్రమే నిద్రపోయేవారన్నారు. చంద్రబాబు అరెస్ట్ తో గుండెపోటుతో మరణించిన వారి కుటుంబ సభ్యులను తాను స్వయంగా వెళ్లి పరామర్శిస్తానని చెప్పారు. చంద్రబాబు కోసం 105 మంది మరణించారని ఆమె తెలిపారు. మిగతాది 2లో...



# చంద్రబాబు, నారా భువనేశ్వరి దీక్షపై మంత్రి రోజా స్పందన

రాజమండ్రి జైల్లో టీడీపీ అధినేత చంద్రబాబు, రాజమండ్రిలో నారా భువనేశ్వరి ఇవాళ ఒక్కరోజు నిరాహార దీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఏపీ క్రీడలు, పర్యాటకం, యువజన వ్యవహారాల మంత్రి రోజా స్పందించారు. ఏదో త్యాగం చేసినట్టు చంద్రబాబు, భువనేశ్వరి దీక్ష చేస్తున్నారని విమర్శించారు. వారికి ప్రజల నుంచి సానుభూతి దక్కదని అన్నారు. చంద్రబాబుది హింసా మార్గమని అందరికీ తెలుసని, ఎన్టీఆర్ నుంచి ముద్రగడ వరకు వేధించిన సంస్కృతి చంద్రబాబు సొంతమని అన్నారు. చంద్రబాబు దొంగ దీక్షను ఎవరూ పట్టించుకోవడంలేదని రోజా వ్యాఖ్యానించారు. చంద్రబాబు గాడ్సే కంటే ఘోరమైన వ్యక్తి అని, ఇవాళ గాంధీ మహాత్ముడ్ని అవమానించేందుకు దీక్ష చేస్తున్నారని విమర్శించారు. ఇక, టీడీపీ నేత బండారు సత్యనారాయణపైనా రోజా మండిపడ్డారు. టీడీపీ నేతలు సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ఓ మహిళా మంత్రిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణమని, అతడి తల్లిదండ్రుల పెంపకం ఎలాంటిదో అతడి వ్యాఖ్యలే చెబుతున్నాయని బండారుపై విమర్శనాస్త్రాలు సంధించారు.

# ఎవరి ధీమా వారిది

# మరి గెలుపెవరిది..?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 02:

ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికల కొత్త లెక్క తెరమీదకి వస్తున్నాయి. చంద్రబాబు అరెస్టు సానుభూతి మరియు టిడిపి కలిసి వస్తాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జగన్ ను ఓడించటం ఖాయమని పవన్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో జగన్ మాత్రం తన నినాదం వై నాట్ 175కి కట్టుబడి ఉన్నారు. సాధ్యమేనా...జగన్ ధీమా వెనుక కారణం ఏంటి. ఎన్నికల వేళ ఏం జరుగుతోంది.

మారుతున్న లెక్కలు:ఏపీలో తిరిగి అధికారంలోకి రావాలనేది సీఎం జగన్ లక్ష్యం. ఒంటరిగా వెళ్తే జగన్ ను ఓడించలేం..కలిసి కట్టుగా వెళ్లి ఎన్నికల్లో జగన్ ను ఓడించాలనేది చంద్రబాబు, పవన్ వ్యూహం. బీజేపీ తమతో కలిసి వస్తుందని ఇప్పటి వరకు అంచనాలు కనిపించాయి. కానీ, పవన్ తాజా ప్రసంగంతో బీజేపీ లేకుండానే..ఈ రెండు పార్టీలు కలిసి వెళ్లేందుకు సిద్దమయ్యాయని స్పష్టం అవుతోంది. పొత్తు కారణంగా కలిసి వచ్చే సామాజిక సమీకరణాలు..2019 ఓటింగ్ లెక్కలతో రెండు పార్టీలు వచ్చే ఎన్నికలకు సిద్దం అవుతున్నాయి. చంద్రబాబు అరెస్ట్ తో ఒక్కసారిగా టీడీపీ లో కుదుపు వచ్చింది. ఈ సమయంలోనే పవన్ ముందుకొచ్చి పొత్తు ప్రకటించారు. టీడీపీలో చంద్రబాబు అరెస్ట్ తరువాత నేతల స్పందన...వ్యవహార శైలి పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

వ్యూహాత్మక అడుగులు:ఈ సమయంలోనే పవన్ వ్యూహాత్మకంగా అడుగులు వేసారు. టీడీపీ నేతలు సైతం ఒక విధంగా తన వైపే చూసేలా వ్యవహరించారు. ఇక, జగన్ పాలన పైన సహజమైన రీతిలో విమర్శలు కొనసాగిస్తున్నారు.

అయితే, బీజేపీతో పొత్తు కొనసాగిస్తున్న పవన్ ఆ పార్టీతో బంధం ఉన్నట్లా..లేదా అనేది మాత్రం స్పష్టత ఇవ్వటం లేదు. ఇదే సమయంలో చంద్రబాబు అరెస్ట్ వెనుక బీజేపీ ఉందనే మరో అనుమానం వారిని వెంటాడుతోంది. జగన్ బలం..శక్తి గురించి ఇప్పుడు వైసీపీ నేతల కంటే ఎక్కువగా పవన్ వివరిస్తున్నారు. జగన్ ను ఓడించాలనే ఉద్దేశంతోనే టీడీపీతో జత కట్టానని..తన అభిమానులు వివరణ ఇస్తున్నారు. అయితే, జగన్ మాత్రం తమ గెలుపు ఖాయమనే ధీమాతో ఉన్నారు. ప్రస్తుతం చంద్రబాబు సానుభూతి..పొత్తుల లెక్కల నడుమ కొత్త ఎత్తులతో ముందుకు వెళ్తున్నారు.

ఓట్ బ్యాంక్ పెంచుకొనేలా:తన ఓట్ బ్యాంక్ మరింత



సుస్థిరం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు రూ 2.35 లక్షల కోట్ల విలువైన పథకాల లబ్దిదారులు తనకు అండగా నిలుస్తారని అంచనా వేస్తున్నారు. 1.98 కోట్ల మంది ప్రభుత్వ పథకాల లబ్దిదారులుగా ఉన్నారని అధికారులు లెక్క. అందులో రైతులే 52 లక్షలు ఉండగా, అమ్మఒడి లబ్దిదారులు 44 లక్షల మంది, వైఎస్సార్ భరసా లబ్దిదారులు 26.40 లక్షల మంది, వైఎస్సార్ ఆసరా కింద 40 లక్షల మందికి పైగా లబ్దిదారులు ఉన్నారు. 65 లక్షల మందికి ప్రతీ నెలా 1వ తేదీన పెన్షన్లు అందుతున్నాయి. ఇక, కొత్తగా ఎన్నికల సమయంలో వరలా ప్రకటనకు కసరత్తు జరుగుతోంది. ప్రతీ ఇంటికి మంచి చేసామనే నమ్మకం జగన్ లో విజయం పై ధీమా పెంచుతోంది. అదే ఎన్నికల నినాదంగా మారింది. చంద్రబాబు అరెస్ట్ తో టీడీపీ అంచనా వేసినట్లుగా సానుభూతి రాలేదనేది వైసీపీ చెబుతోంది.

పాజిటివ్ ఓట్ పై నమ్మకం:పొత్తు ప్రభావం మూడు జిల్లాల్లో పాక్షికంగా ఉంటుందని అంచనా వేస్తోంది. ఇక, 30 లక్షల మందికి ఇంటి పట్టాలు ఇవ్వనున్నారు. ఎన్నికల వేళ ప్రకటనకు మరిన్ని నిర్ణయాల పైన కసరత్తు జరుగుతన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో చంద్రబాబు ఏం చెప్పినా అమలు చేయరని.

తాను ఏం చెప్పినా చేసి తీరుతాననే విశ్వసనీయత తనకు కలిసి వస్తుందనేది జగన్ నమ్మకం. టీడీపీ జగన్ కు పోటీకి సంక్షేమ మేనిఫెస్టో తీసుకొచ్చినా స్పందన రాని అంశాన్ని వైసీపీ గుర్తు చేస్తోంది. దీంతో..మరింత పక్కాగా సోషల్ ఇంజనీరింగ్..సంక్షేమం తమను గెలిపిస్తాయనేది వైసీపీ నేతల ధీమగా కనిపిస్తోంది.

# జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి.

## -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 02:
జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను అలవర్చుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం మహాత్మా గాంధీ 154 వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిషా తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అహింసా మార్గంలో నడిచి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను అలవర్చుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని సూచిస్తూ ప్రజలందరికీ మహాత్మా గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఆ మహనీయుడిని తలచుకోవడం జరుగుతోందన్నారు. గాంధీ మహాత్ముడు నేర్పించిన సిద్ధాంతాలు, ఆదర్శాలను ఆదర్శంగా తీసుకోవడంతో పాటు భావితరాలవారు తు.చ తప్పకుండా పాటించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సంకల్పాన్ని సాకారం చేసిన ఏకైక వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న సదుద్దేశంతో గ్రామాల్లోనే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలన్నీ ప్రజలందరికీ అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సత్యమేవ జయతే దీక్షను చేపట్టిన నారా భువనేశ్వరి.




ఆ కుటుంబాలకు అండగా నిలబడతాతన ఆయుష్షు కూడా పోసుకుని చంద్రబాబు జీవించాలని ఆమె ఉద్వేగ్నంగా ప్రసంగించారు. అవసరమైనప్పుడు తాను ప్రజలతోనే ఉంటానని, వారి కోసమే పోరాడతానని భువనేశ్వరి తెలిపారు. హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేశారన్నారు. చంద్రబాబు రోజుకు 19 గంటలు ప్రజల కోసం పనిచేసేవారన్నారు. ఈ సారి మీ ఓటును సరిగా వేయాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని చంద్రబాబు పరితపించేవారని భువనేశ్వరి అన్నారు. దీక్షలో పాల్గొన్న వాళ్లందరికీ భువనేశ్వరి ధన్యావాదాలు తెలిపారు. తాము ఎప్పుడూ అధికారాన్ని దుర్వినియోగం చేయలేదని చెప్పారు.

# జాతిపిత మహాత్మాకు వినతిపత్రం ఇచ్చిన జర్నలిస్టులు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 02:
అక్టోబర్ 2వ తేదీ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయులు "సేవ్ జర్నలిజం డే" ను పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ దగ్గర నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజే శాఖ తరపున ఏపీయూడబ్ల్యూజే నాయకులతో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ యు డబ్ల్యూ జే నాయకులు శ్యామ్ సుందర్ లాల్, జనార్ధన్ రెడ్డి, చలంబాబు, మధులు మాట్లాడుతూ... అర్హులైన జర్నలిస్టులు అక్రెడిటేషన్ ఇవ్వాలని, హెల్త్ కార్డులివ్వాలని, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కోసం ప్రత్యేక పథకం తీసుకు రావాలని, అదేవిధంగా కరోనాతో మృతిచెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం అమలు చేయాలని, జర్నలిస్టులపై పలు జిల్లాల్లో దాడులు జరిగాయని, పైగా జర్నలిస్టులపై అక్రమకేసులు బనాయించారని, వాటన్నిటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేకచట్టం చేయాలని, గతఏడాది కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాన్ని పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు రైల్వేలో గతంలో ఉన్న ప్రయాణరాయితీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నంద్యాల జిల్లా కమిటీ నాయకులతోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

# జహిరాబాద్ లో టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందు నిరసన

### -ధర్నా, ఆర్డీఓ కు వినతి పత్రం సమర్పణ

(జహీరాబాద్
దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని, అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్ లను పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్లతో గాంధీ జయంతి రోజున ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు జాహిరాబాద్ లో టియుడబ్ల్యూజే జాహిరాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం జహిరాబాద్ పట్టణంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆ వరణలో గాల మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నినాదాలు చేసారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మీనాజ్, జే. శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ దేశంలోనీ పాలకవర్గాలు జర్నలిస్టుల హక్కులను హరించి వేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
పత్రికల హక్కులను కాల రాస్తున్నాయన్నారు. పాత్రికేయులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓ వెంకరెడ్డి, డిప్యుటీ తహసీల్దార్ కు మెమోరాండం సమర్పించారు. నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజేష్, మాణిక్ పాటిల్ తో పాటు బస్వరాజ్, అహ్మద్, అంజయ్య, అక్టర్ హుస్సేన్, శంషాద్దీన్, ముజహిద్, ముబీన్, మహబూబ్ గౌరీ, రఫీ, అబ్దుల్ హాయ్, నసీరుద్దీన్, సత్యనారాయణ రెడ్డి, నాదర్ గౌరీ, షాజద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 02:
నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లో గల ఎల్ కె ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు అక్టోబర్ 2 గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి సనత్ కుమార్ గారు గాంధీ చిత్రపటానికి మరియు లాల్ బహుదూర్ శాస్త్రి గారి చిత్రపటానికి పూలమాలలు వేసినారు. ఆయన మాట్లాడుతూ ఈరోజు జాతిపిత మహాత్మా గాంధీ మహాత్మా గాంధీ జయంతిని అలాగే లాల్ బహుదూర్ శాస్త్రి జన్మదిన కూడా అన్నారు సత్యం అహింస ధర్మం కోసం మహాత్మా గాంధీజీ పోరాడితే లాల్ బహుదూర్ శాస్త్రి గారి జై జవాన్ జై కిసాన్ అనే నివాదంతో ఉన్నారు. స్వతంత్ర ఉద్యమంలో ఎంతో ప్రముఖ పాత్రను వహించారు ఇటువంటి మహనీయుల ను గుర్తు చేసుకుంటూ వారి జయంత్ ను జరుపుకుని విద్యార్థులకు వారి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వయసు ప్రిన్సిపల్ నిర్మలాదేవి కోఆర్డినేటర్ శ్రీకాంత్ మరియు ఏవో బాబి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 02:
సోమవారం మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వినోద్ అనే విద్యార్థికి లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు కసెట్టి చంద్రశేఖర్ చదువు కొనసాగించడానికి ఆర్థిక సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చంద్రమోహన్, జిల్లా చైర్మన్ కశేట్టి చంద్రశేఖర్, కార్యదర్శి సోమేశుల నాగరాజు, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జిల్లా చైర్మన్ ఎంపీవి రమణయ్య, మేడా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం.

### -సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి.



ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 02:
అక్టోబర్ 2 న గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మన జాతిపిత శ్రీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి మరియు స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ లాల్ బహాదుర్ శాస్త్ర జయంతి సందర్బంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మన జాతిపిత శ్రీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి మరియు శ్రీ లాల్ బహూదూర్ శాస్త్రి జయంతి సందర్బంగా వారి చిత్ర పటాలకు పూల మాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

## విజేతలను అభినందించిన మండల అధ్యక్షురాలు - బుడ్డా రెడ్డి యశస్విని.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 02:
మహానంది క్షేత్రంలో ఎనిమిదవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సబ్‌బిజూనియర్ బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి 13 జిల్లాల నుండి బాలురుల %఑% బాలికల జట్లు పోటీలలో తలపడి గెలుపొందిన విద్యార్థులకు మేమొంటోస్ ఇచ్చి అభినందించిన మహానంది మండల అధ్యక్షురాలు బుడ్డా రెడ్డి యశస్విని. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి, నంద్యాల గురు రాజ స్కూల్ చైర్మన్ దస్తగిరి గారు, మహానంది క్షేత్ర%శీ% ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొమ్మ మహేశ్వర్ రెడ్డి, మహానంది దేవస్థానం కార్యిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, కందుల రాంభూపాల్ రెడ్డి, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కులం, మతం పేరుతో ప్రతిపక్షాలు ఈ సమాజాన్ని చీల్చుతున్నాయి..

## విపక్షాలపై ప్రధాని మోదీ ఎటాక్




తన మాటలతో మాయ చేయడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిట్ట. 'చెప్పేవన్నీ శ్రీరంగనీతులు చేసేవన్నీ ..... పనులు' అనే సామెత తరహాలో ప్రతిపక్షాలపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుంటారు.తమ హయాంలో జరుగుతున్న తప్పులు, దాడులు, ఘర్షణలు, అవినీతి, తప్పిన హామీలు, ఇంకా ఇతర వ్యవహారాల గురించి మాట్లాడకుండా.. ప్రతిపక్షాల తప్పుల్ని ఎత్తి చూపడంలో మాత్రం ఎల్లప్పుడూ ముందుంటారు. ఇప్పుడు మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలోనూ.. మోదీ తన మాటల అస్త్రాన్ని ప్రయోగించారు. కాంగ్రెస్‌ని టార్గెట్ చేసుకొని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "అభివృద్ధి వ్యతిరేకులకు ఈ దేశం ఆరు దశాబ్దాల సమయం ఇచ్చింది. కానీ మేము అధికారంలోకి వచ్చి కేవలం 9 సంవత్సరాలే అవుతోంది. తొమ్మిదేళ్లలోనే ఇంత పని చేయగలిగినప్పుడు, 60 ఏళ్లు చేసి ఉంటే ఈ దేశం ఇంకెలా ఉండేది. కానీ.. వాళ్లు 60 ఏళ్ల సమయమిచ్చినా ఏం చేయలేకపోయారు. ఇది వారి వైఫల్యం. అప్పుడు వాళ్లు పేదవాళ్ళ భావోద్వేగాలతో ఆడుకునేవారు. ఈరోజు కూడా అదే ఆట ఆడుతున్నారు. అప్పుడు కులం పేరుతో సమాజాన్ని చీల్చేవారు, నేడు కూడా అదే పాపం చేస్తున్నారు. అప్పుడూ అవినీతిలో కూరుకుపోయారు, నేడు కూడా తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారు" అంటూ సంచలన ఆరోపణలు చేశారు.కాంగ్రెస్ దురహంకార కూటమి నేతలు మహిళలపై ఎలాంటి కించపరిచే వ్యాఖ్యలు చేస్తున్నారో మనం రోజూ చూస్తూనే ఉన్నామని ప్రధాని మోదీ అన్నారు. మహిళలకు హక్కులు దక్కాలని వీళ్లు కోరుకోవడం లేదని.. అందుకే వీళ్లు కులం, మతం పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఒక్క రోజులో తమ ప్రభుత్వం చేసినన్న ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన పనులు ఏ ఇతర ప్రభుత్వాలు ఒక్క ఏడాదిలో చేయలేవని అన్నారు. కొత్త ఆలోచనలు, అభివృద్ధికి రోడ్ మ్యాప్ లేని వ్యక్తుల వల్ల మధ్యప్రదేశ్ ఎప్పుడూ అభివృద్ధి చెందదని పేర్కొన్నారు. దేశ ప్రగతిని ద్వేషించడమే వారి ఏకైక లక్ష్యమని.. వారి ద్వేషంతో దేశం సాధించిన విజయాలను కూడా మర్చిపోతారంటూ మోదీ విమర్శలు గుప్పించారు.

ఇదే సమయంలో ప్రధాని మోదీ మహిళా రిజర్వేషన్ బిల్లుని ప్రస్తావించారు. "ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి, వెళ్లాయి. లోక్‌సభ, అసెంబ్లీలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తప్పుడు వాగ్దానాలు చేసి, మహిళలను పదే పదే ఓట్లు అడిగారు. కానీ.. పార్లమెంట్‌లో కుట్రలు చేసి చట్టం చేయకుండా అడ్డుకున్నారు. కానీ.. ఈ మోదీ హామీ ఇచ్చినట్టు నేడు 'మహిళా శక్తి చట్టం' వాస్తవరూపం దాల్చింది" అని మోదీ చెప్పుకొచ్చారు. కాగా.. తన ప్రసంగానికి ముందు ప్రధాని మోదీ రాష్ట్రానికి రూ.19,000 కోట్లకు పైగా ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.

## ఆసియా క్రీడల్లో కాంస్యం సాధించిన తెలంగాణ బిడ్డ అగసర నందిని...




చైనాలోని హాంగ్ ఝౌ నగరంలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో తెలంగాణకు చెందిన అగసర నందిని హెప్టాథ్లాన్ ఈవెంట్ లో కాంస్యం చేజిక్కించుకుంది. ఈ క్రీడాంశంలో నందిని 57.12 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచింది.

అయితే, ఇదే ఈవెంట్ లో భారత్ కు చెందిన మరో అథ్లెట్ స్వప్న బర్మన్ 57.08 పాయింట్లు సాధించి త్రుటిలో పతకం చేజార్చుకుంది. దాంతో, స్వప్న బర్మన్... అగసర నందినిపై అత్యంత తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తాను ఒక 'ట్రాన్స్ జెండర్' కారణంగా కాంస్య పతకాన్ని కోల్పోయానని సోషల్ మీడియాలో పోస్టు చేసింది. అయితే, ఈ వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీయడంతో స్వప్న వెంటనే తన పోస్టును సోషల్ మీడియా నుంచి తొలగించింది. కానీ అప్పటికే ఆమె వ్యాఖ్యలు మీడియాకెక్కాయి. ఈ నేపథ్యంలో, తోటి అథ్లెట్ ను వ్యక్తిగతంగా విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలకు స్వప్న బర్మన్ మూల్యం చెల్లించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇతర అథ్లెట్లను విమర్శించడం, ఆరోపణలు చేయడం అథ్లెటిక్స్ కమిషన్ నియమావళికి విరుద్ధం. దాంతో ఆమెపై చర్యలు తీసుకుంటారని భావిస్తున్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ మాజీ ప్రధాని, లాల్ బహుదూర్ శాస్త్రి యువత ఆదర్శంగ తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ అక్టోబర్ 02:

భారత జాతిపిత, అహింసా మార్గంలో స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించిన యోధుడు మహాత్మా గాంధీ గారి మరియు జై జవాన్ జై కిసాన్ అంటూ దేశ ప్రజల్లో స్ఫూర్తి రగిలించిన భారత మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి గారి జయంతి వేడుకలను ఆళ్ళగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన నాయకులు మైలేరి మల్లయ్య ఘనంగా నిర్వహించి, గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సమరంలో ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణాలర్పించి మనకు స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చారని అలాంటి మహాయోధులను స్ఫూర్తితో నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ గారు దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామ రాజ్యాన్ని తీసుకొస్తే రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయకుండా గ్రామపంచాయతీ నిధులను పక్కదారి మళ్లించి గాంధీ గారు కలలు కన్నా గ్రామ అభివృద్ధిని నిర్వీర్యం చేశారని తెలియజేశారు. గాంధీజీ మార్గం అన్ని తరాలకు మరియు నేటి రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.




కార్యక్రమంలో జనసేన నాయకులు మహబూబ్ బాషా, వెంకటసుబ్బయ్య, నయమత్ ఖాన్, లోకేష్ గౌడ్, షఫరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ని సన్మానించన వైస్సార్సీపీ మండల కన్వీనర్లు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 02:

శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ శిల్పా చక్రపాణి రెడ్డి ఆశీస్సులతో, పార్టీ ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహానంది మండలం కన్వీనర్ గా కొమ్మా మహేశ్వర రెడ్డి , బండి ఆత్మకూరు మండలం కన్వీనర్ గా బారెడ్డి శ్రీనివాస రెడ్డి, వెలుగోడు మండల కన్వీనర్ గా అంబాల ప్రభాకర్ రెడ్డి గార్లు వైస్సార్సీపీ మండల కన్వీనర్లుగా ఎన్నికైన శుభ సందర్భంగా నేడు నంద్యాలలో ఎమ్మెల్యే గారి స్వగృహంలో శిల్పా చక్రపాణి రెడ్డి ని పుష్ప గుచ్చాలతో, శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు అక్టోబర్ 02: నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగద్యాల మండల ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్లో గాంధీ జయంతి వేడుకలు పోలీస్ సిబ్బంది ఘనంగా ఈ సందర్భంగా వేణుగోపాల్ జయరాం. శ్రీనివాసులు. జాషువా. మహమ్మద్ రఫీ. పోలీసు స్టేషన్ సిబ్బంది.గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ గురించిన ఓ ప్రత్యేకమైన విషయాన్ని తెలుసుకుందాం....గాంధీ జయంతి 2023 : అక్టోబర్ 2 యావత్తు భారత జాతికి ఓ పండుగ రోజు ఎందుకంటే.. నేడు మహాత్ముని జన్మదినం. ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తుగా నేడు దేశ వ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటారు. అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమం నుండి 2 కిలోమీటర్ల దూరంలో సబర్మతి జైలులో ఓ దేవాలయం ఉంది. అది ఒక రకంగా సెల్. సబర్మతి సెంట్రల్ జైలులో ఉన్న ఈ సెల్‌కు ఓ ప్రత్యేకత, ప్రాముఖ్యత ఉంది. మహాత్మ గాంధీ సబర్మతి సెంట్రల్ జైలులో 10 రోజులు గడిపారు. మహాత్మా గాంధీని మార్చి 22, 1922 నాడు అరెస్టు చేశారని. ఈ పది అడుగుల జైలులో పదిరోజులపాటు మహాత్మ గాంధీని ఇక్కడే ఉంచారట. మహాత్మా గాంధీ జైలులో గడిపిన ఈ చోటును అక్కడున్న ఖైదీలు పవిత్రంగా భావిస్తారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం మహాత్మా గాంధీ గడిపిన ఈ చోటులో జ్యోతి వెలిగించి శ్రద్ధాంజలి ఘటిస్తార చెప్పుకొస్తున్నారు. ఈ చోటును గాంధీ ఖోలి అంటారు. శిక్ష ముగిసిన తర్వాత కూడా కొంత మంది ఖైదీలు ఇక్కడే ఉంటున్నారట. గాంధీ భౌతికంగా మన మధ్యలో లేరు.. కానీ ఇక్కడున్న వారందరూ మహాత్మా గాంధీ ఆత్మ మాత్రం ఇక్కడే ఉందని విశ్వసిస్తారట ఇక్కడ జీవిత ఖైదు అనుభవిస్తున్న వారు మహాత్మా గాంధీని దేవుడితో పోల్చుతూ.. దేవుడు దేవాలయాల్లో ఉన్నాడో, లేదో తెలియదు కానీ మహాత్మా గాంధీ మాత్రం ఇక్కడున్నారని భావిస్తారట. ఇప్పటికీ గాంధీ ఇక్కడే ఉన్నారు, అందుకే ఆయనకు శ్రద్ధాంజలి ఘటించేందుకు జ్యోతిని వెలిగిస్తారని కొన్ని కథనాల సమాచారం.అయితే ఎప్పటి నుంచి జ్యోతిని ఇలా వెలిగిస్తున్నారనే ప్రశ్నకు మాత్రం వాళ్ల దగ్గర సమాధానం లేదు. మహాత్మా గాంధీతోపాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా భారతదేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో భాగంగా అరెస్టయి ఈ జైలుకు వచ్చారు. ఈ జైలులో మహాత్మా గాంధీతో పాటు సర్దార్ పటేల్ జైలులో గడిపిన చోటు కూడా సర్దార్ యార్డ్ అయ్యింది. అది గాంధీ ఖోలికి పక్కనే ఉంటుంది. నేడు గాంధీ జయంతి సందర్భంగా మరొక్క సారి మహాత్ముని తలుచుకుందాం. ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ సిబ్బంది.




## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి.



ఆంధ్ర ప్రగతి వెలుగోడు అక్టోబర్ 02:

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల వివక్ష చూపిస్తుందని , వారి సమస్యలను పరిష్కరించడం లో విఫలం చెందిందని జర్నలిస్టులు అన్నారు. వెలుగోడు మండలం లోని జర్నలిస్టులు గాంధీ జయంతి సందర్భంగా ఏపీయు డబ్ల్యు జె ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం డే నిర్వహించారు.గాంధీ నగర్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి తమ డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. గుర్తింపు కార్డులతో సంబంధం లేకుండా అక్రిడేషన్ లను జర్నలిస్టుల%శీ%దరికి ఇవ్వాలని , హెల్త్ కార్డులను మంజూరు చేయాలని , జర్నలిస్టుల పై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించుటకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని , కరోనా తో మరణించిన వారి కుటుంబాలకు వెంటనే ఎక్సుగ్రెసియా చెలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయు డబ్ల్యు జె జిల్లా కార్యవర్గ సభ్యుడు , విశాలాంధ్ర రఘు రాముడు , ఆంధ్రప్రభ సుల్తాన్ , తెలుగు వార్త నాజీర్ , దేశపోరాటం రాఘవేంద్ర , సూర్య చంద్రశేఖర్ , టి.వి.5 షాభిర్ , స్టార్ టుడే రాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన మహిళా వైద్య శిబిరం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 02: సోమవారం మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని స్థానిక కసెట్టి వెంకటసుబ్బమ్మ బాలాజీ మర్చంట్ కళ్యాణ మండపం మహిళా విభాగం ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం సహకారంతో బాలాజీ కళ్యాణ మండపం ఆవరణలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది.

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మహిళలు పిల్లల కోసం మొత్తం మహిళా స్పెషలిస్ట్ వైద్యులు వివిధ విభాగాలకు చెందిన వారు పాల్గొని వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. నిర్వహించిన బాలాజీ కళ్యాణ మండపం మహిళా విభాగం వారికి అభినందనలు తెలిపారు.



ఈ శిబిరంలో 25 మంది మహిళా వైద్యులు వివిధ విభాగాలకు చెందిన స్పెషలిస్టులు 200 మంది పైగా మహిళల్ని, పిల్లల్ని పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఉచితంగా ఈసీజీ, షుగరు ,హిమోగ్లోబిన్ పరీక్షలను కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నర్మదా, డాక్టర్ మాధవి, ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ అరుణకుమారి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ వసుధ, రాష్ట్ర మహిళా మిషన్ పింక్ హెల్త్ విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, వైద్యులు షబ్నం,శైలజ, సరిత, సునీత ,లలిత, కీర్తి, స్ఫూర్తి, కవిత ,క్రాంతి, శ్రావణి, శిల్పా , సరస్వతి,శశి కిరణ్,అనూష,కల్పన , లక్ష్మీ ప్రసన్న, అనిత, తేజస్విని ,జగన్ , అనిల్ తదితర వైద్యులు,13వ వార్డు కౌన్సిలర్ కందే శ్యాంసుందర్ లాల్, మరియు బాలాజీ కళ్యాణ మండపం మహిళా మండలి సభ్యులు లగిసెట్టి భారతి, కూరాకు వాసవి, చాటకొండ గీత, శిల్ప, దుద్దేల సుష్మ, సుంకు లీల, నాగరత్నమ్మ, మల్లిక,పుష్పలత, మౌనిక,

కమిటీ అధ్యక్షులు కశెట్టి కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్,దేసు చరన్దాస్ గుప్త,నల్లగట్ల నరసింహారావు,కార్యదర్శి నారాయణ శ్రీనివాస కుమార్, కోశాధికారి దుద్దేల సురేష్ బాబు, కూరాకు కృష్ణమూర్తి మలిపెద్ది శ్రీకాంత్, బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్తా, తదితరులు పాల్గొనడం జరిగినది.

# గాంధీజీ కలల స్వరాజ్యాన్ని నిర్మిద్దాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 02: భారతదేశాన్ని స్వతంత్రం దేశంగా నిర్మించడంలో గాంధీజీ పాత్ర అత్యంత ప్రాముఖ్యమైనదని అటువంటి అత్యున్నత భావాలు గల వ్యక్తికి నివాళు లర్పించడం ప్రతి భారతీయుని బాధ్యత అని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మాధవ స్వామి పేర్కొన్నారు. బనగానపల్లె డివిజన్ లోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఏపీటీఎఫ్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం ఏర్పడాలంటే ప్రతి భారతీయుడు తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించినప్పుడే అది సాధ్యమవుతుందని తెలిపారు. భారతదేశం సకల వనరులకు ,సకల సంపదలకు మూలమని అటువంటి భారతదేశ సంపదను వనరులను సక్రమంగా వినియోగించుకుంటూ ఒక క్రమ పద్ధతిలో భారతదేశానికి ఉపయోగపడేలా ప్రతి భారతీయుడు నడుచుకోవాలని పేర్కొన్నారు. సాటి మనిషిని ప్రేమిస్తూ శాంతిని నెలకొల్పాలని భారతదేశం అంటేనే శాంతికి నిలయమని నిరూపించాలని కోరారు. అటువంటి కలల స్వరాజ్యాన్ని నిర్మించినప్పుడే గాంధీజీకి నిజమైన నివాళులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఏం మధుసూదన్ రావు మండల అధ్యక్షులు జై వెంకట




కృష్ణుడు రాష్ట్ర కౌన్సిలర్ వి. సుబ్బరాయుడు, కె. రమేష్ , శేఖర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను పాటించని వైసిపి ప్రభుత్వం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 02:

మహాత్మా గాంధీ ఆశయాలను వైసిపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుంది అని నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి,మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు.గాంధీ జయంతి సందర్భంగా దీక్ష శిబిరం దగ్గర గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన సత్యమేవ జయతే దీక్షా శిబిరం లో ఆయన మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 20 వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం శాంతియుతంగా పోరాడిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు.మహాత్మా గాంధీ ఆశయాలను వైసిపి ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు.రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్యాయాలు,దౌర్జన్యాలు పెరిగిపోయాయని విమర్శించారు.పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రశ్నించే వారిపై అన్యాయంగా కేసులు పెడుతున్నారని అన్నారు.మాజీ సిఎం ను ఎన్నికల్లో ఎదుర్కోలేక తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టించారు అన్నారు.20 రోజులు గడుస్తున్నా అన్యాయం చేయలేదు కాబట్టే బెయిల్ పిటిషన్ వేయించు కోకుండా ,చట్టాలపై గౌరవంతో బయటికి రావాలనే ఆలోచన లేకుండా న్యాయం కోసం ధైర్యం జైల్లో వున్నారని అన్నారు.వయసును గౌరవించ కుండా కక్ష సాధించడానికి అక్రమ కేసులు పెట్టారని అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ వల్ల మేలు జరిగిన వారందరూ ప్రపంచవ్యాప్తంగా బాబు కు మద్దతు తెలుపుతున్నారు అన్నారు.ప్రభుత్వ విధానాలపై ప్రజలు వార్నింగ్ ఇస్తున్నారని పేర్కొన్నారు.తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు కేసులకు భయపడే నైజం కాదన్నారు.ఈ కార్యక్రమంలో దీక్షలో కుర్చున్నవారికి టిడిపి రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహమ్మద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీనియర్ న్యాయవాది రామచంద్ర రావు,రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఇలియాస్ సంఘీభావం తెలిపారు.అనంతరం దీక్షలో పాల్గొన్న వారికి మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాప్ రెడ్డి,భూమా




బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

20 వ రోజు దీక్షలో కూర్చున్న టీడీపీ మునిసిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ మహబూబ్ వలి,1 వార్డ్ కౌన్సిలర్ నాగార్జున,రాష్ట్ర మహిళ కార్యదర్శి కౌన్సిలర్ జైనాభి,కౌన్సిలర్ శ్రీదేవి.28 వార్డ్ ఇంఛార్జి బ్యాంక్ తిమ్మయ్య,42 వార్డ్ ఇంఛార్జి పిల్లి వెంకటేశ్వర్లు,గుర్రం లక్ష్మీ, టీడీపీ పట్టణ వైస్ ప్రెసిడెంట్ ఆయూబ్ బాషా,గుల్లి బాషా,జయప్రకాష్,బుజ్జి,మాబాష,షైక్ ముత్తుజవలి(బాబు),బేగ్,తదితరులు దీక్షలో పాల్గొన్నారు.



## నేడు మునిపల్లి మండలానికి ఎమ్మెల్యే రాక



(మునిపల్లి ఈనెల 3వ తేదీ మంగళవారం నాడు ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మునిపల్లి మండలంలో ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు హాజరవుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటల నుండి ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పర్యటించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ ఎంపీపీ శైలజ శంకర్ తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## వికలాంగులకు ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలి



(హైదరాబాద్ ¯ వికలాంగులందరికీ ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలని వికలాంగుల పెన్షన్ 10వేల రూపాయలకు పెంచాలని అక్టోబర్ 9న ఇందిరాపార్కు-వద్ద జరిగే మహాధర్న ను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే వెంకట్ ,ఎం అ డ ి వ య ్ ) ృ పిలుపునిచ్చారు.సోమవారం చిక్కడపల్లి రాష్ట్ర కార్యాలయంలో మహాధర్నా తరఫున పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్కోని రాజు , బి స్వామి, కే కాశప్పా ,రాష్ట్ర సహాయ కార్యదర్శి పి బాలేశ్వర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ సురుపంగ ప్రకాష్, రంగారెడ్డి, ఏ భుజంగారెడ్డి, ఏ లింగన్న, వీరబోయిన వెంకన్న, ప్రభు స్వామి తదితరులు పాల్గొన్నారు

## బీసీ రాజకీయ వాటా కై పోరాడుదాం

### -సంగారెడ్డి కి చేరుకున్న బీసీ చైతన్య యాత్ర



(సంగారెడ్డి

బీసీలు రాజకీయంగా పోరాడాలని తెలంగాణ సోషల్ ఫోరమ్ టి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో బీసీ రాజకీయ చైతన్య ప్రచారం యాత్ర సంగారెడ్డి చేరుకున్న సందర్భంగా టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లంటు.చంద్రశేఖర్ యాదవ్, కార్యదర్శి ఎల్.వేణు గోపాల్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు ను గెలుపిచుకోవాలని పిలుపునిచ్చారు. 60% ఉన్న బీసీలకు 60 % సీట్లు ఇవ్వాలని, మహిళలకి కూడా సమాన వాటా కై డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో జనసేన అసంబ్లీ ఇంచార్జి సాకేత్, మహిళా నాయకులు అర్.లక్ష్మి, అరుణ, టి ఎస్ ఎఫ్ నాయకులు మహిపాల్ కురుమ, కాజాపాషా, ఆంజనేయులు, శివ, అరుణ్ గౌడ్, రాము ముదిరాజ్, రవి నేత, సర్దార్,మోహన్,వెంకట్,శివాజీ,రవి, తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం మున్సిపాలిటీలో స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమం.




బొల్లారం) వ్యాధులకు,అనారోగ్యాలకు కారణం మన పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడమే అని కాంగ్రెస్ పార్టీ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ పరిధిలోని మోడల్ స్కూల్ లో ఏర్పాటుచేసిన స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమానికి విశిష్ట అతిథిగా బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాలక్రమేణా ప్రతిఒక్కరు ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి పలకాలని ఆయన కోరారు. బొల్లారం మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కార్యాలయ,సఫాయి సిబ్బంది,అంగన్వాడి సిబ్బందిని,22 వార్డుల కౌన్సిలర్లను మరియు వార్డుకు 5 గురి చొప్పున మున్సిపాలిటీకి సహకరిస్తున్న స్థానికులను ఆయన సన్మానించి స్వచ్ఛత సర్టిఫికెట్బ్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ చైరన్ రోజా ,కమీషనర్ సంగారెడ్డి ,సిఐ నాయీముద్దీన్ ,ఆయా వార్డుల కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## నిర్మాణం పూర్తి అయిన రోడ్డు ను పరిశీలించిన ఎక్స్ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి.



(బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఐ డి ఏ కాలనీలో బ్యాంకు సౌరస్తా నుండి స్వర్గీయ శ్రీ ప్రతాప్ రెడ్డి విగ్రహం వరకు ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకుని స్థాయిలో అందుబాటులో కి వచ్చిన రోడ్డు ను మాజి జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి పరిశీలించారు, పూర్తిస్థాయిలో అందుబాటులో కి వస్తుంది కావున బారి వాహనాలన్ని ఈరోడ్డు మీదుగా రాకపోకలు సాగించాలని ఈసందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య ,యువనాయకులు బసీర్ , శ్రీశైలం చిరంజీవి తదితర కాలనీ వాసులు పాల్గోన్నారు.